

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 6 పేజీలు


### బాధ్యతలు చేపట్టిన

## నూతన పాలకవర్గం సభ్యులు

### - పాల్గొన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు...

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ మున్సిపల్ నూతన పాలకవర్గం సభ్యులు గురువారం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్‌గా గోనె లహరి, వైస్ చైర్మన్ గా కాట్పల్లి వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పాలకవర్గం సభ్యులందరూ అధికారికంగా కొలువు తీరారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ చాంబర్ లో వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర కో పరేటివ్ యూనియన్ చైర్మన్ (మిగతా 2లో)





### పరీక్ష కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్‌కు

## తావులేకుండా చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య బోధన్**

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బోధన్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. పట్టణంలోని తొమ్మిది కేంద్రాల్లో ఇంటర్ సెకండియర్ పరీక్షలు గురువారం ప్రారంభం కాగా.. కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆమె అధికారులతో మాట్లాడారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. పట్టణంలోని తొమ్మిది సెంటర్లలో 3,007 విద్యార్థులకు గాను గురువారం 2,920మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులు ఉన్నారు.



## కామారెడ్డిలో స్వార్థ రాజకీయాల కోసమే రచ్చ

### - బిజెపి తన ఓటమి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పై ఆరోపణలు

### - జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల జరుగుతున్న రచ్చ కేవలం రాజకీయ స్వార్థం కోసమే నని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల వ్యాయామం గత కొన్ని సంవత్సరాల నుంచి జరుగుతుందని ఆ విషయం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల తర్వాత రావడం చూస్తుంటే జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో బిజెపి స్థానాలు గెలువక పోవడం (మిగతా 2లో)

### శిక్షణ పొందిన డీలర్లకు

## ప్రశంస పత్రాల అందించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో




### అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత మహాదేవ స్వామి

## జాతర కళ్యాణ మహోత్సవం

### - ఆలయ దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**సూర్య కమ్మర్ పల్లి**

మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో హరిహర క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత మహాదేవస్వామి కళ్యాణం ఉత్సవం గురువారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి సుప్రభాత సేవ మొదలుకొని శ్రీ అన్నపూర్ణ సమేత మహాదేవ స్వామివారి కళ్యాణం అన్న దాన కార్యక్రమానికి చుట్టూ పక్క(మిగతా 2లో)





## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత మహాదేవ స్వామి

# జాతర కళ్యాణ మహోత్సవం

(మొదటి పేజి తరువాయి)

గ్రామాల భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి, సర్పంచ్ నెలిమెల రేవతి గంగాధర్ మాట్లాడుతూ ఆలయంలో మూడు రోజుల నుండి త్రియహిక హోమ కళ్యాణం,కుంకుమార్చన, మహా పూర్ణాహుతి, ఆశీర్వాచనా మరియు స్వామి వారి పల్లకి సేవతో రథదిక్పాలక బలిహారం చేసి శ్రీ అన్నపూర్ణ సమేత స్వామి వారిని నంది వాహనం పై ఘనంగా రథోత్సవ కార్యక్రమాన్ని గ్రామ మార్కెట్ కమిటీ నుండి గ్రామ శివారు వరకు డప్పుల సొంపుతో,కోలాటాల,భజన ఆటపాటలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అజయ్ శర్మ,రమణ, మహేష్, గణేష్ పంతులు గ్రామ అభివృద్ధి ఉపాధ్యక్షులు గంగాధర్ రాదరపు, క్యాషియర్ శ్రీనివాస్, కార్యదర్శి కుందేటి సత్యనారాయణ, రైటర్ సాగర్,గుగులావత్



స్వామి, నరేందర్, మేకల ప్రసాద్, శ్రవణ్, నాయిని పురుషోత్తం,పెంద్యాల శంకర్, దాము, పడిగేల అశోక్,గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు చిన్న పెద్ద ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

## గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం.

**సూర్య మోపాల్**

న్యాల్ కల్ గ్రామానికి చెందిన ఓగెల లక్ష్మాన్ (45) పదునైన ఆయుధంతో గొంతు కోసుకొని ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. గమనించిన తల్లి సాయమ్మ స్థానికుల ద్వారా 108అంబులెన్సుకు సమాచారం అందించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయంతో లక్ష్మణ్ మాట్లాడలేకపోవడంతో ఆయన తల్లి సాయమ్మ, అక్క అబ్బవ్వ ద్వారా వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపారు. మొదటి భార్య చనిపోవడం, రెండో భార్య విడిచి వెళ్లి పోవడంతో లక్ష్మణ్ తాగుడికి బానిసై జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఎచ్వో పేర్కొన్నారు.

## భజన గీతాలాపనలతో సాయి పల్లకి సేవ

**సూర్య వేల్పూర్**



వేల్పూరు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం, శివాలయం ప్రాంగణంలో గురువారం సుప్రభాత సేవ, కాకడ హారతి నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ధ్యాన మందిరం నుండి సాయిబాబా చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి భజన కళాకారులతో భజన పాటలు పాడుతూ ఆనందంగా నృత్యాలు చేస్తూ ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. సచ్చిదానంద రాజాధిరాజా... శ్రీ షిరిడి పురవాసా దేవా... జన్మజన్మాల పుణ్యాల ఫలము... తారక నామమే మధురమురా... అంటూ చక్కటి గాత్రంతో మధురంగా భజన గీతాల పాటల్ని పాడారు. బొల్లు మాధవి శ్రీనివాస్ ఆర్మూర్, మేకల లావణ్య వినోద్ పచ్చల నడుకుడ, దేవయ్య దంపతులు భీంగల్ అన్నదానం చేశారు. అన్నదాతలకు ఆలయ అర్చకుడు శాలువా కప్పి సన్మానించారు. అన్నదాతలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గోవిందగిరి స్వామి చిత్రపటాల్ని బహుకరించారు. అనంతరం అన్నసత్రాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన సాయి భక్తులు, సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగంగా మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**

గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యను పరిష్కరించేందుకై మురికి కాల్వను శుభ్రం చేయించినట్లు సర్పంచ్ క్యాతం యోగేష్ తెలిపారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో గల క్యాతం గల్లి, ఇందిరమ్మ కాలనీలో మరియు ఇతర వార్డులలో, హనుమాన్ ఆలయం వద్ద గల పెద్ద మురికి కాలువలను శుభ్రం చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. గత 15 రోజుల నుండి గ్రామంలో ప్రత్యేక కూలీల తోటి సుమారు 20 మందితో మురికి కాలువల శుభ్రం చేయించడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, వార్డు సభ్యుడు మదారి, సిబ్బంది అర్బాజ్, తదితరులు ఉన్నారు.



## వృద్ధుడు ఆత్మహత్య - కుటుంబ కలహాలే కారణమా?

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో చెప్యాల సిద్దరాములు (75) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మృతుడు మద్యపానానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడని కుటుంబంలో జరిగిన వాగ్వాదం అనంతరం క్షణికావేశంలో ఈ దారుణానికి పాల్పడినట్లు మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు రాజంపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు..

## అక్రమ ఇసుక రవాణా పట్టివేత -- లారీ స్వాధీనం

**సూర్య బాల్కొండ**

బుధవారం అర్ధరాత్రి సమయంలో బాల్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది నైట్ పట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో చిట్టాపూర్ గ్రామ పరిధిలో అనుమానాస్పదంగా అధిక వేగంతో వెళ్తున్న లారీని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో లారీ నంబర్ టూ 16 ఖదీ 7717 ద్వారా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. లారీ కథలాపూర్ నుంచి వస్తుండగా చిట్టాపూర్ సమీపంలో పట్టుకున్నారు.లారీ డ్రైవర్ రజినీకాంత్‌ను అదుపులోకి తీసుకుని, లారీతో పాటు లోడ్ చేసిన ఇసుకను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ రజినీకాంత్ మరియు లారీ యజమాని రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీకి సైనికుడిలా పనిచేస్తా

### - గ్రామ నూతన అధ్యక్షుడు కృష్ణమూర్తి

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీకి సైనికుడిలా పనిచేస్తూ పార్టీ నిర్ణయాల మేరకు కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాసుల కృష్ణమూర్తి అన్నారు. గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అబిష్టమేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడుగా మాసుల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షునిగా అవుసుల రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా బండ రమేష్, జాయింట్ కార్యదర్శిగా సూరంపల్లి యాదగిరి,కోశాధికారిగా తలారి యాద గిరి, కార్యవర్గ సభ్యులుగా దేవసోత్ బద్రు,కీసరి రాములు,సంఘం రాజమణి,కడల రాజవ్వ,చింతకుంట గంగయ్య,పాపన్నపేట దుర్గాపతి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్గా వంశి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గం పార్టీ ఆదేశాల మేరకు పనిచేయాలని పార్టీ అధిష్టాన్ని ధిక్కరిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు.నూతన గ్రామ అధ్యక్షుడు మాసుల కృష్ణమూర్తి మాట్లాడుతూ కాంగ్రెష్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ చేపడుతున్న పథకాలను ఇంటింటికి చేరావేస్థానాని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు బన్నీ సక్రు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంజరి ఎల్లమయ్య,నగేష్,మనిగిరి నాగరాజు, సాయికుమార్,చాకలి రమేష్,బండారి సంజీవ రెడ్డి,మాసుల శివయ్య,బాసు చంద్రం,తలారి శీను,సతీష్ పటేల్,అయ్యపల్లి సర్పంచ్ గోనె లింగం,వైయస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్,నిజ్జన నరేష్,కీసరి అజయ్,నీల నవీన్,దాసరి శ్రీను,బాసు సంతు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం సభ్యులు..

(మొదటి పేజి తరువాయి)

మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ ఆమ్దాన్, టిపిసిసి అధికార ప్రతినిధి ఏబి శ్రీనివాస్ చిన్న, ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. లిఆర్మూర్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తా.. చైర్ పర్సన్ గోనె లహరి... ఆర్మూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి అన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అధికారానికి కొత్తగా అయినప్పటికీ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి పెర్కిట్ గ్రామాలలో సైతం అభివృద్ధి చేయడానికి వెనుకాడేది లేదన్నారు. పార్టీలకతీతంగా అందరితో అభివృద్ధిలో పాలు పంచుకుంటానని అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి సహకారంతో జిల్లా రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధుల సహాయంతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాట్పల్లి వెంకటరెడ్డి, కమిషనర్, రఘు, దామోదర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన డీలర్లకు ప్రశంస పత్రాల అందించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధ్యక్షతన బుధవారం దేసి డి ఎ ఈ ఎస్ ఐ ప్రోగ్రాం శిక్షణ పూర్తి చేసిన 120 ఇన్పుట్ డీలర్లకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగినది. ఈ 2023-24 బ్యాచ్ లో బిచ్కుంద నుండి 40 డీలర్లు, బాన్సువాడ నుంచి 40 డీలర్లు ,ఎల్లారెడ్డి నుంచి 40 డీలర్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇదే కార్యక్రమంలో ఫర్టిలైజర్ ఆప్ పైన రైతు బీమా పైన ాణాూ, హీూా లను సమీక్ష చేయడం జరిగినది. వీటిలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు సంబంధించిన డెత్ సర్టిఫికెట్స్ , పోలీస్ ఫైనల్ రిపోర్ట్స్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ ను వివిధ శాఖలకు పంపి తద్వారా రైతు బీమా క్లెయిమ్స్ ను రైతులకు త్వరగా బీమా సొమ్ము అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎ ఓ , ణూణ ాూహీూ, ణూాజుూ× ఫెసిలిటేటర్ , ాణాూ, హీూా, ాూ(ు) లు , మినిస్టీరియల్ స్టాఫ్ , డీలర్లు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డిలో స్వార్థ రాజకీయాల కోసమే రచ్చ

(మొదటి పేజి తరువాయి)

జీవించు జీర్ణించుకోలేకపోవడంతో కాంగ్రెస్పై బురద జలడమే వారి నైజం. అధిక స్థానాలు రాకపోవడం వల్లే ఉనికి కోసం రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కళాశాల ఆస్తుల మీద ప్రేమ ఉంటే కళాశాల అభివృద్ధి కమిటీల మెంబర్గా ఉన్న కామారెడ్డి ఎమ్మెల్యే విద్యార్థి సంఘాల నాయకులకు కళాశాల ఆస్తుల గురించి పూర్తి వివరాలు తెలుసా అని రచ్చ చేసుకోవడం ఎందుకని కేవలం ప్రజల ముందు కాకుండా పత్రిక ప్రతినిధులను ముందు పెట్టి కళాశాల ఆస్తుల వివరాలను ప్రకటిస్తే సరిపోలేదని కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొట్టడం కార్యకర్తలు రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకే బిజెపి నాయకులు రాద్ధాంతం చేశారన్నారు. జుక్కల్ నియోజకవర్గం లో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలోని లెండి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 40 వేల మెట్రిక్ ఎకరాల కు సాగునీరు అందుతుందని, నాగమడుగు ఎత్తిపోతల పథకం పూర్తి అయితే 30 వేల మెట్రిక్ ఎకరాల భూములు సస్యశ్యామలమవుతాయని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. ఇప్పటికే మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఇరు రాష్ట్రాలు నిధులు మంజూరు చేస్తే పనులు పూర్తయి భూములు శాశ్వతంగా సస్య శ్యామలమవుతాయని తెలిపారు. తాత్కాలిక పనుల కంటే శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పూర్తిచేస్తే ప్రజల గుండెల్లో నిలిచిపోతామని అన్నారు. జుక్కల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానాన్ని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘువాన్ని కలెక్టరేట్లో కలిసి పలు అభివృద్ధి పనుల పై చర్చించారు. గతంలో రూర్బన్ పథకం కింద చేపట్టిన పనులు, మిగిలిపోయిన పనులతో పాటు, కౌలాస్, నిజాంసాగర్ ప్రాజెక్టుల వద్ద టూరిజం డెవలప్మెంట్ కోసం స్థలాలు అప్పగించామని నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర టూరిజం మంత్రి తోపాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి నియోజక వర్గ సమస్యలను వివరించినట్లు తెలిపారు.

# సమాచార హక్కు చట్టం క్యాలెండర్ను ఆవిష్కరించిన కామారెడ్డి మున్సిపల్ చైర్మన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం – 2005 యొక్క 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి... ఈరోజు ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన కామారెడ్డి పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి గారిని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, ప్రతినిధులు కలిసి చైర్ పర్సన్ గారిని పుష్ప మొక్క ను అందజేసి వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే సమాచార హక్కు చట్టం 2005 నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సహచట ప్రతినిధులు అందరిని వారు సమాచార హక్కు చట్టం – 2005 కామారెడ్డి జిల్లాలో పగడ్బందీగా అమలు కొరకు వీరు చేస్తున్న అవగాహన సదస్సులు, ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను గుర్తించి సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహా చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం,జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్ ,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లిశీ భయ్యా, రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్ , ప్రతినిధులు కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ మహిళా విభాగం యు భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు కాసర్ల లింగ, పట్టణ కార్యదర్శి పంతులు బొట్టు రవి ,,జిల్లా సలహాదారులు శ్రీకాంత్ అబుల్ రెడ్డి,బట్టు శ్రీనివాస్,ఎం సుధాకర్,ఎండి అన్వర్ గౌరీ,ఎండ్. జావిద్, మహ్మద్ కరీం మీడియా,, రామచంద్ర పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టిన విలేకరులు

**-మున్సిపల్ కార్మికులకు వాటర్ బాటిల్స్ డొనేట్**
**- బొకేలు శాలువాలు వద్దు నూతన**
**-చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నూతన మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ను స్థానిక విలేకరుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారి కలిసిన సందర్భంగా విలేకరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ బొకేలు, శాలువాలు వంటి ఆడంబరాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ఇస్తూ పేదలకు అవసరమై మంచి చేయాలని ఇందులో భాగంగా , వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కార్మికుల కోసం వాటర్ బాటిల్స్ను అందజేశారు. ప్రజాసేవలో ముందుండే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ముఖ్యమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వాటర్ బాటిల్స్ ను డొనేట్ చేసినందుకు చైర్పర్సన్ విలేకరులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వాటిని స్వయంగా మున్సిపల్ కార్మికులకు అందజేయాలని సూచించారు. వారి సూచన మేరకు కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయనున్నట్లు విలేకరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐలేని రాజు , ఎం.ఏ. కరీం, మొహమ్మద్ అజీమ్, సయ్యద్ జావీద్ అలీ, లోకోటి ప్రణీత్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**-లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,నర్సరీ,అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలని అన్నారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ కమ్మరి ఏగొండ,పంచాయతీ కార్యదర్శి రవి కాంత్,గ్రామస్తులు మూన్నరు రవి,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు కాళిదాస్,నర్సరీ నిర్వాహకులు,పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించి

**- మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలి**

**సూర్య మాక్లూర్**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామం మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మౌనిక మృతికి కారకులైన అగ్రవర్ణాల రెడ్ల ను కఠినంగా శిక్షించి మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలని రజక సంఘం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, డిఎస్పి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మహారాజు మాట్లాడుతూ. మౌనిక మృతికి కారకులైన కుల అహంకార రెడ్డి దుండగులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం, ఉండడానికి ఇల్లు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో- కన్వీనర్ ప్రేమ్, మండల రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రసాద్, సతీష్, రవి, దర్గాల సాయిలు, కిషన్, శ్రీహరి, భూమేష్, నర్సయ్య, ఒడ్డెన్న, గంగాధర్, భూమన్న పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## రేపటి నుండి జాతీయ సెమినార్

**- ఏర్పాట్లు పూర్తి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి ) కామారెడ్డి లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్ కు సర్వం సిద్ధమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అతిథుల రాక, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, మరియు సాంకేతిక ఏర్పా ట్లను ప్రిన్సిపాల్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులు మరియు పరిశోధనల ప్రాముఖ్యతను వివరించడానికి ఈ సెమినార్ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10గంటలకు జ్యోతి ప్రజ్వలనతో సెమినార్ ప్రారంభమవుతుంది.మొదటి రోజు రెండు ప్రధాన సెషన్లు నిర్వహించబడతాయి. ఇందులో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మేధావులు, ప్రొఫెసర్లు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు .సెమినార్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే ప్రధాన వక్తలు, ప్రతినిధులు ఇప్పటికే కామారెడ్డికి చేరుకున్నారు. వారికి కళాశాల తరపున ఘనస్వాగతం పలికి, వసతి సౌకర్యాలను కల్పించారు.సెమినార్కు ముందు రోజైన నేడు కళాశాలలో కోలాహలం నెలకొంది. అధ్యాపక బృందం, విద్యార్థి వాలంటీర్లు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్నారు. ఈ సెమినార్ ద్వారా విద్యార్థులకు మరియు పరిశోధ కులకు ఎంతో మేలు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## దయాల్ 100 మిస్ యూస్ చేసినందుకు ఒకరికి జైలు శిక్ష

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



మద్యం మత్తులో డయల్ 100 కు ఫోన్ చేస్తూ అసభ్యంగా మాట్లాడుతున్న యువకుడిని ఆర్మూర్ మెజిస్ట్రేట్ కు తరలించారు, ముప్కాల్ మండలంలోని రేంజర్ల గ్రామానికి చెందిన సరుగుల ప్రేమ్ కుమార్ తండ్రి పేరు హనుమంతు ను ఆర్మూర్ జే ఎఫ్ సీ ఎమ్ 10 రోజుల జైలు శిక్ష విధిస్తున్నట్లు ముప్కాల్ ఎస్ఐ కిరణ్ పాల్ పేర్కొన్నారు.

## అధునాతన హంగులతో తిరుమల ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలో కనివిని ఎరుగని రీతిలో తిరుమల ఐస్ క్రీం పార్లర్ హంగులతో విశాలమైన సీటింగ్ తో నూతన ఒరవడిగా కామారెడ్డి లోనే అత్యాధునిక ఫర్నిచర్ తో తిరుమల ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు చేసినట్లు యజమాని మహావీర్ తెలిపారు. ఈ మేరకే దినదిన అభివృద్ధి చెందుతున్న కామారెడ్డి పట్టణానికి సరిపడా అన్ని రకాల ఐస్ క్రీమ్ లతోపాటు రకరకాల డిషెస్ ఏర్పాటు చేసినట్లు యజమాని తెలిపారు. ఈ మేరకే పట్టణంలోని ప్రజలు ఉన్నా ఒకే ఒక ఐస్ క్రీమ్ పార్లర్ లో తండోపతండాలుగా ప్రజలు ఐస్ క్రీములు సేవిస్తూ సేద తీరుతున్నారు రాబోయే వేసవికాలంలో కామారెడ్డి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఐస్ క్రీమ్ పార్లర్ యజమాని మహావీర్ కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఐస్క్రీం పార్లర్ తీర్చిదిద్దినట్లు తిరుమల ఐస్క్రీం యజమానులు మహావీర్, సురేష్ తెలిపారు.




## వరి సాగులో ఆధునిక పద్ధతులు: రైతులకు డీఎస్ఆర్ పై శిక్షణ

**సూర్య బాల్కొండ /మెండోరా**



మెండోర మండల కేంద్రంలో గల రైతు వేదికలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో డీఎస్ఆర్ (డైరెక్ట్ సీడెడ్ రైస్) విధానం ద్వారా వరి విత్తనాలు విత్తడం, దీనివల్ల రైతులకు రూ. 8000–10000 వరకు ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని ట్రైనర్ కావేరి తెలిపారు. ఎరువులు, దుక్కి మందుల వాడకం, కాంప్లెక్స్ ఎరువులలోని నత్రజని, భాస్వరం శాతం, అధిక పెట్టుబడి భారం తగ్గించే విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ట్రైనర్ కావేరి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వంశీ కృష్ణ, జేసీఫ్ రవి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి 22వ వార్షికోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల గ్రామంలో గంగపుత్ర సంఘం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని నిర్మించి స్వామివారిని ప్రతిష్ఠించారు. దీనికిగాను ప్రతిఏటా ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అదేవిధంగా 22వ సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. గురువారం నా ఉదయం నిత్య పూజ, సాయంత్రం నిత్య పూజ, బలిహరణము, పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 27వ తేదీన మరలా నిత్య పూజ, సాయంత్రం నిత్య పూజ, బలిహరణము, పల్లకి సేవలు నిర్వహిస్తామని తెలిపారు. 28న అభిషేకము, వస్త్రాలంకరణ, మండపారాధన, ఆహ్వానము గంగాజల అభిషేకం ఎదురుకోలు కార్యక్రమాలు 11 గంటల ముప్పై ఐదు నిమిషాలకు కళ్యాణ మహోత్సవాన్ని జరుపనున్నట్లు గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. 28వ తేదీన అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన విడిసి సభ్యులు

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా సానుకూలంగా స్పందించినట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దీమేరి భూమయ్యా,ద్యాగ నరేష్, అబ్బులు,పల్లెన్న, ప్రభాకర్,సాయిలు, పోషన్న,రవి,నరేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేద మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో గురువారం విద్యుత్ ఘాతంతో తండాకు చెందిన ధానవత్ ప్రకాష్ పాడి గేద మృతి చెందిందని తాండ వాసులు తెలిపారు.ప్రతి రోజు లాగే ధానవత్ ప్రకాష్ తన 3 పాడి గేదలను ఉదయం మెతకు తీసుక వెళ్లారు.మధ్యాహ్నం ప్రకాష్ భోజనానికి వెళ్లిన సమయంలో గేదె మేత మేసుకుంటూ కాసుల కత్త శివారులో అతని పొలంలో ఉన్న ట్రాన్స్ఫరం ఎర్థింగ్ వైర్ కు విద్యుత్ సరఫర అయి గేదె వైరకు తగలడంతో మృతి చెందిందని వారన్నారు.సంఘటన స్థలానికి జూనియర్ లైన్ మెన్ రాజు వెళ్లి గేద మృతికి గల కారణాలు తెలుసుకొని నివేదికను ఉన్నతాదికారులకు పంపనున్నట్లు చెప్పారు.సుమారు గేదె విలువ 60 వేల రూపాయలు ఉంటుందని వారు అన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

# గిరిజన శాఖలో అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**- మెమోరాండం సమర్పించిన కామారెడ్డి జిల్లా శాఖ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గిరిజన సంక్షేమ శాఖలో ద్వితీయ శ్రేణి భాషా పండితులను, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలి మరియు గిరిజన సంక్షేమ పాఠశాలల, ఉపాధ్యాయుల, విద్యార్థుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ రెండవ దశ పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి గారికి టీపీటీఫ్ కామారెడ్డి జిల్లా పరిపాలనాధికారి గారికి మెమోరాండం సమర్పించడమైనది.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పోస్టులను అప్ గ్రేడ్ చేసి, వెంటనే పదోన్నతులు కల్పించాలి.కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేళ్లను వర్తింపజేసి, మొదటి తేదీన వేతనాలు చెల్లించాలి.బదిలీలు, పదోన్న



తుల షెడ్యూల్ విడుదల చేయాలి.317 అమలు అనంతరం మిగిలిపోయిన స్పౌజ్, మెడికల్ గ్రౌండ్, స్థానికత కోల్పోయిన టీచర్లకు న్యాయం చేయాలి.కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి, పదోన్నతులు ఇవ్వాలి.కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలను 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయాలి అన్ని సబ్ జెక్టుల టీచర్లను నియమించాలి. ప్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలి.ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి.అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిపాలన, పర్యవేక్షణ, అకడమిక్ విధానం అమలు చేయాలి.అకడమిక్ పర్యవేక్షణకు విద్యా సంబంధిత అధికారులను నియమించాలి.సర్వీస్ పర్సన్లను నియమించాలి.వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులు మంజూరు చేయాలి.గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పీఎస్ ఎచ్ ఎం పోస్టులు మంజూరు చేయాలని. కోరు తూ కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ సార్ గారికి మెమోరండం ఇస్తున్న టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, జిల్లా కార్యదర్శి గోప్ శ్రీనివాస్, కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల కఠిన చర్యలు

**- ఒకరికి 7 రోజుల జైలు శిక్ష, 12 మందికి జరిమానా**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రజల ప్రాణ భద్రతను పరిరక్షించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందిని గుర్తించి, వారి పై కేసులు నమోదు చేసి గౌరవ కోర్టులో హాజరుపరచడం జరిగింది.డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, గౌరవ కోర్టు 12 మందికి జరిమానా విధించడంతో పాటు, ఒక నిందితుడికి 7 రోజుల సాదారణ జైలు శిక్ష విధించింది.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాకుండా, అత్యంత ప్రమాదకరమైన చర్య. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాల్లో వాహనం నడిపే వ్యక్తి ప్రాణంతో పాటు, ఇతర నిరపరాధుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రతి వ్యక్తి తన కుటుంబం, పిల్లలు మరియు తనపై ఆధారపడిన వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో ప్రజలు కేసులు, కోర్టు చర్యలు మరియు జరిమానాల గురించి మాత్రమే ఆలోచించకుండా, స్వచ్ఛందంగా తమ ప్రాణ భద్రత, కుటుంబ భద్రత మరియు సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## వెనుకబడిన ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి కలెక్టర్ సహకరించాలి

**-ఎమ్మెల్యే వినతి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జుక్కల్ నియోజకవర్గం నకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పై జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావ్ గురువారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి అభివృద్ధి పనుల పై చర్చించారు.వైద్యం,గృహనిర్మాణం, సాగునీరు, అటవీ , పర్యాటక శాఖలకు సంబంధించిన పనుల పురోగతి పై చర్చించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి జుక్కల్ నియోజకవర్గం ను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## శిక్షణ పొందిన డీలర్లకు ప్రశంస పత్రాల అందించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**




జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధ్యక్షతన బుధవారం దేసి డి ఎ ఈ ఎస్ ఐ ప్రోగ్రాం శిక్షణ పూర్తి చేసిన 120 ఇన్పుట్ డీలర్లకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగినది. ఈ 2023-24 బ్యాచ్ లో బిచ్కుంద నుండి 40 డీలర్లు, బాన్సువాడ నుంచి 40 డీలర్లు ,ఎల్లారెడ్డి నుంచి 40 డీలర్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఇదే కార్యక్రమంలో ఫర్టిలైజర్ ఆప్ పైన రైతు బీమా పైన ADA, MAO లను సమీక్ష చేయడం జరిగినది.వీటిలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు సంబంధించిన డెత్ సర్టిఫికెట్స్ , పోలీస్ ఫైనల్ రిపోర్ట్స్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ ను వివిధ శాఖలకు పంపి తద్వారా రైతు బీమా క్లెయిమ్స్ ను రైతులకు త్వరగా బీమా సొమ్ము అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్ర ✓మంలో డి ఎ ఓ , DPD ATMA, DAESI ™|˜d¾*టేటర్ , ADA, MAO, AO(T) లు , మినిస్టీరియల్ స్టాఫ్ , డీలర్లు పాల్గొనడం జరిగింది.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బిజెపి రైతు నాయకులు నూతుల శ్రీనివాసరెడ్డి డిమాండ్**

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండలంలోని పచ్చల నడుకుడ గ్రామం లో మొన్న కురిసిన అకాల వర్షాలకు మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నందున ఆ పంటలను బిజెపి జిల్లా రైతు నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల పక్షాన మాట్లాడుతూ మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బ తిందని ఎకరాకు 60 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశీలన అనంతరం వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంట ఈ మండలంలో 112 ఎకరాలు నష్టపోవడం జరిగింది అని దీనిలో కౌలుకు తీసుకున్న రైతులు కూడా ఉన్నారు అని నివేదిక సమర్పించే సమయంలో రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు బాల్ కిషన్ నిమ్మల పెద్దన్న ఎల్బీ గంగారం నల్లవెల్లి లింగన్న రుక్మన్న రైతులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

**- సర్పంచ్ రేఖ సుదర్శన్**

**సూర్య- బిక్కనూర్**



నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని మండల కేంద్ర సర్పంచ్ రేఖ సుదర్శన్ చెప్పారు. గురువారం మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకున్న బోయిని లక్ష్మి లింగం దంపతులు గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతర ప్రక్రియని, ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్పంచ్ దంపతులు కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి 27 వార్షికోత్సవ వేడుకలు

**-పంచామృత అభిషేకము హారతితో పాల్గొన్న ఆడపడుచులు**

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలోభక్తిశ్రద్ధలతో కుంకు మార్చన గ్రామ వైదిక పురోహితులు వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామికి అభిషేకం, అంకురార్పణ, మండప అర్చన, బలిహరణం నిర్వహించమని పురోహితులు నవీన్ ఆచార్యులు అన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉదయం స్వామివారికి అలంకరణ పంచామృత అభిషేక ముహారతి, కళ్యాణ ఉత్సవం అన్న సత్రము రాత్రి రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని నవీన్ ఆచార్యులు, గ్రామ కమిటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్ర మంలో గ్రామ కమిటీ సభ్యులు, మహిళలు, హనుమాన్ మాల ధారణ భక్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

**- పలు పాఠశాలల తనిఖీ**

**సూర్య ఆర్మూర్ రూరల్**



ఆర్మూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ రాజా గంగారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ మండలంలోని సుర్బిరియల్, ఖానాపూర్, ఖానాపూర్ వడ్డెర కాలనీ, ఫతేపూర్, సుర్బియల్ ఉన్నత పాఠశాల ఫతేపూర్ ఉన్నత పాఠశాలలను గురువారం ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమానికి చేపడుతున్న చర్యలు, పిల్లలలో భాషాంశాల అవగాహన తీరు, గణిత బోధనలో అనుసరిస్తున్న మెలుకువలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాటశాలలలో చదువుతున్న విద్యార్థుల అందరికీ భాషాంశాల పట్ల గణితంశాల పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అమలు పరుస్తున్న ప్రత్యేక తరగతులు అమలు తీరు విషయమై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ సభ్యులతో సర్పంచ్ సమావేశం

**సూర్య రెంజల్**



మండలంలోని పేపర్ మిల్ సర్పంచ్ అత్తర్ మొహీనుద్దిన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. గురువారం ఈ సమావేశంలో గ్రామపంచాయతీ చేపట్టవలసిన పనులు మరియు గతంలో చేపట్టిన పనులపై పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో ఉన్నటువంటి త్రాగునీటి, వీధి దీపాల మరియు శానిటేషన్ తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగంగా సహకరించి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న ఆర్థిక లావాదేవీల వాటిపై మాట్లాడారు. వార్డులలో సమస్యలలో ఉన్నటువంటి వాటిని దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అఫ్జల్ ఖాన్, వార్డు సభ్యులు దేవ్ బాయ్,రమేష్, దౌలత్ ఖాన్, దిల్సన్ పాషా, ఇబ్రహీం, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 8 వ వార్షిక పూజలు

**సూర్య బీబీపేట**



మండల కేంద్రం లో శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 8వ వార్షికోత్సవ పూజల సందర్భంగా ఉదయం గణపతి హోమం తదుపరి అష్టాభిషేకం, కలిసాభిషేకం జరిగింది, అయ్యప్ప స్వామి మాలాదారులు దంపతుల సమేతంగ వచ్చారు, తదుపరి తీర్థప్రసాదాలు పంచామృతం మరియు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మనోజ్ పాండే పంతులు, గురు స్వామి చంద్రశేఖర్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు చందుపట్ల విట్టల్, కార్యదర్శి బా శెట్టి నాగేశ్వర్, అరికెలా నందకుమార్, లింగాల రాజా గౌడ్, వడ్ల వెంకటేశం, తోడుపునూరు సాయి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కాంతిని పంచిన కాంతయ్య

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాంతయ్య పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన అతిధులు కాంతయ్య ను ఘనంగా సన్మానించి కాంతయ్య తన ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు కాంతిని పంచాడని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయన మాట్లాడుతూ కాంతయ్య మొదటినుండి పిఆర్టియు బాధ్యులుగా ఉంటూ టిఆర్టి అంటే కాంతయ్య కాంతయ్య అంటే ఎన్ టి పి ఆర్ టి యు అని ఎన్నో రకాలుగా పిఆర్టియుకు సేవలు కల్పించారని తెలిపారు. తన 25 వసంతాల కాలంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని అంతే కాకుండా ఆయన జీవితంలో అనేక రకాల సమస్యకు పరిష్కారాలు కనుగొంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాట పడ్డారని అన్నారు. వారి శేష జీవితం బాగుండాలని కోరుకున్నారు. టిఆర్టి ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని ఎప్పటికప్పుడు తీర్చడానికి కాంతయ్య ముందు ఒడేవాడని అన్నారు. పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి ఉపాధ్యాయ బృందం కాంతయ్యను శాలువలు పూలమాలలు మెమొంటోతో సత్కరించడం జరిగింది. విద్యార్థులందరూ తరగతుల వారిగా కాంతయ్య బహుమతులు ఇస్తూ గౌరవించారు. ఈ కార్యక్రమంలో కాంతయ్య మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో 14 సంవత్సరాలుగా పనిచేశానని ఇంతవరకు నాలుగు పాఠశాలలు పనిచేసే ఈ పాఠశాలలో పదవి విరమణ పొందుతున్నందుకు తనకు సంతోషంగా ఉందని తెలిపారు. నాకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు గ్రామ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షులు కొలగం దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షంగౌడ్ నిజాంబాద్ జిల్లా పిఆర్టి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ రెడ్డి కిషన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ పటేల్ గౌరవ అతిథులుగా స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ రాజేశ్వర్ అతిథులుగా దీగం రాములు అంక్సాపూర్ విడిసి సభ్యులు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంటా అశోక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవానందం నరసింహారావు రాష్ట్ర బాధ్యులు దేవరాజ్ విజయ్ కుమార్ రాజేందర్ పాల్గొన్నారు పాఠశాల ఉపాధ్యాయ బృందం దేవరాజ్ రఘునాథ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

### - ఎంపీడీవో

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో ఎంపీడీవో బాలకృష్ణ పర్యటించారు. గ్రామంలోని నర్సరీ, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు అంగన్వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం, సంరక్షణ విధానాలపై వివరా లు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదా రులకు త్వరగా అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందు తున్న పోషకాహారం, సదుపాయాలను పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధి పనులు సమ యానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## నిరుపేద కుటుంబశీ పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం

**సూర్య,బీర్కూర్**



నిరుపేద కుటుంబశీ తమ్మలి రేఖ కూతురు పెళ్లి ఖర్చులకు బీర్కూర్ గ్రామ ఉప సర్పంచ్ పరమేష్ మరియు వార్డు సభ్యులు 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబా నికి అందజేశారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామములో పేద కుటుం బాలకు ఆర్థిక సహాయాన్ని అందిచడానికి తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొరిమేరఘు, మహేష్, ఆనంద్,భాస్కర్ నాయకులు శంకర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఇన్నోవేషన్ సెంటర్ సందర్శనకు వెళ్లిన విద్యార్థులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని విద్యార్థుల్లో విజ్ఞానాసక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో క్రైమ్ ఫ్రీ ఇండియా వ్యవస్థాపకుడు, జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్, మండల కేంద్రానికి చెందిన గడ్డం మల్లేశం గత నెలలో మండల వ్యాప్తంగా 11 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులను గురువారం ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, మరియు ఆజాద్ ఇంజనీరింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ సందర్శనకు తీసుకెళ్లారు. ఈ విజ్ఞాన యాత్రను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రేఖ సుదర్శన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞాన యాత్ర ద్వారా విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహ సాంకేతికత, ఆధునిక ఇంజనీరింగ్ పరిజ్ఞానం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, ఉపాధ్యాయులు తమ్మల రాజు, స్వామి, అనూష,మంజుల లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో కొనసాగు తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష ల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసా గగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అను గుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచిం చారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకా శం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశి ంచారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థి తుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.

## రాగి తీగలు చోరీ

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ భాడిసి శివారులోని గుర్తు తెలియని దుండగులు 25 కేవీ నియంత్రికను ధ్వంసం చేసి అందు లోని తీగలు చోరీ చేసినట్లు లైన్ ఇన్ స్పెక్టర్ జీహిరోద్దీన్ పిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసిన సర్పంచ్ రేంజర్ల అనిల్ కుమార్

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలం బరంగ్ఎడిగి గ్రామంలో సర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజలు నిర్వహిం చారు. అనంతరం సర్పంచ్ అనిల్ మాట్లాడు తూ నిరుపేద లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య ఉద్దేశమని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలు అసలైన లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గురునాథ్, వార్డు సభ్యులు అనిల్, గ్రామస్తులు అమృత్, హన్మగొండ, గంగొండ, మలుగొండ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాగిర్తి పల్లి లో ఘనంగా పెద్దమ్మ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలను అందంగా అలంకరించి గ్రామంలో డప్పు చప్పుల మధ్య ఊరేగించి పోచమ్మ ఆలయానికి తీసుకువెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా పెద్దమ్మ కళ్యాణం శుక్రవారం ముదిరాజ్ సంఘ సభ్యులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ సర్పంచ్ గంగయ్యగారి నర్సింలు, ఉప సర్పంచ్ స్వామి, ముదిరాజ్ సంఘ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## న్యాయ అవగాహన కార్యక్రమం

**సూర్య రాజంపేట**




రాజంపేట మండల మహిళా సమైక్య సమావేశంలో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ టీ. నాగరాణి మహిళలకు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. పేదలు, మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఉచితంగా న్యాయ సలహా, న్యాయవాది నియామకం, కోర్టు ఖర్చుల భారం భరించడం వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలను వేగంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ. మహిళా సంఘ అధ్యక్షురాలు లక్ష్మి మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మెను ప్రకారం భోజనాన్ని అందించాలి

### - మండల విద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**




ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందజే స్తున్న మధ్యాహ్న భోజనాన్ని మెను ప్రకారం అందించాలని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని బస్వాపూర్ రైతు వేదికలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సోమవారం నుండి శనివారం వరకు నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,వారానికి కచ్చితంగా మూడు గుడ్లు, నాణ్యమైన నిర్దేశించిన ఆహార పదార్థాలతో కూడిన ఆహారం వండి వడ్డిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత దేవి, 45 మంది ప్రధానోపాధ్యాయులు, 45 మంది మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చుతున్న వేళ ..!

## - సొంత మేనిఫెస్టో అమలు.కు శ్రీకారం.- 8 వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా కు నీరాజనాల వెల్లువ..!

సూర్య/ఎల్లారెడ్డి.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గెలిచిన తర్వాత తుంగలో తొక్కడం నేటి రాజకీయాల్లో చూస్తు న్నాం.. కానీ ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తనకంటూ ఒక సొంత మేనిఫెస్టో తయారుచేసి ఎనిమిదో వార్డులో వదలడంతో ప్రధాన పార్టీ అభ్యర్థులు కంగుతిన్నారు ఓటర్లు ఆ మేనిఫెస్టోకు ఆకర్షితులై ఓటు వేసి గెలిపించారు అందులో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసి ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా శభాష్ అనిపించుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన అనంతరం తన మేనిఫెస్టో లో ఉన్న వాగ్దానాలలో ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నారు , 8వ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా ప్రకటించిన అమ్మాయి వివాహానికి 11,000 రూపాయల హామీని గురువారం అమలు చేశారు. ఎనిమిదో వార్డులో ఉన్న అమ్మాయిలలో ఎవరికైనా వివాహం జరిగితే 11



వేల రూపాయలు అందజేస్తానని మేనిఫెస్టోలో ప్రకటించారు. ఈ మేరకు ఎనిమిదో వార్డులోని ముశెట్టి నాగరాజ్, అనిత దంపతుల కుమార్తె ముశెట్టి హర్షిత వివాహం అజయ్ తో గురువారం ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముశెట్టి హర్షితకు 11వేల రూపాయలతో పాటు చీరె సారె. తో కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా స్నేహ గుప్తా దంపతులు సత్కరించారు. సిద్ధి శ్రీధర్ గుప్తా మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో వారు ఆనందించారు. ఎనిమిదవ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఆడపిల్ల వివాహానికి 11000, అంతక్రియలకు 10,000, ఆడపిల్ల జన్మిస్తే 11,000, ఆరు నెలలకు ఒకసారి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తానని సిద్ధి శ్రీధర్ గుప్త ప్రకటించారు. అలాగే ఎనిమిదవ వార్డు ప్రజల కోసం బాడీ ఫ్రీజర్ను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. వార్డులో ఎవరైనా ఇల్లు కట్టుకుంటే ఎలాంటి అవినీతికి తావు లేకుండా అనుమతులు ఇప్పిస్తానని వార్డు ప్రజలకు ఇచ్చిన హామీల్లో మరో ముఖ్యమైనది. ఇచ్చిన హామీలు మరిచిపోయే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో హామీలను నెరవేర్చేందుకు నడుంబిగించిన సిద్ధి శ్రీధర్ గుప్తా ను మిగతా నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పట్టణ ప్రజలు బాహాటంగా అంటున్నారు ఇలా ప్రతి వార్డులో గెలిచిన కౌన్సిలర్లు ఇలా చేయాలి అని చెవులు కొరుక్కుంటున్నారు మరి ఎంత వరకు చేస్తారో వేచి చూద్దాం...!

# దెబ్బతిన్న నరాలకు ఆధునిక శస్త్ర చికిత్స

## -మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు -యశోద హాస్పిటల్ వైద్యులు పి. ప్రకాష్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రమాదవశత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ)వైద్యులు పి. ప్రకాష్ వెల్లడించారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం. ఈ బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీతో చేతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయన్నారు . అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వలన గాయాలు కావడం చాలా సాధారణమన్నారు.ముఖ్యంగా ఈ నరాల గాయాలు యవ్వనంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు..ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ గాయాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. . ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యున్ని సంప్రదించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారన్నారు.సరియైన సమయంలో నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఫలితాలు రావడంలో చాలా తేడా ఉంటుందన్నారు. ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన




వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలన్నారు .నరాల గాయాలు అయిన వ్యక్తుల చేతిలో కదలికలు ఉండకపోవడం,చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం , మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం , పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది వైద్యున్ని సంప్రదించడం లో జాప్యం చేస్తూ ఫిజియోథెరపీ చేయకుండా సరియైన సమయంలో వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత ఫలితాలు చూడలేకపోతుంటామన్నారు.చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు నరాల శస్త్ర చికిత్సలు చేసే వైద్యులని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు,స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చన్నారు.చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని, తెగిన నరాలని జోడించడం కానీ లేదా తెగిన నరాలకి వేరే నరాలను జోడించడం, కండరాలను జోడించడం వల్ల టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ కారణంగా చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు . ఇలాంటి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యున్ని సంప్రదించి బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కు తగిన వైద్యం తీసుకొవలన్నారు.ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించారు.

# కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టిన విలేకరులు

## -మున్సిపల్ కార్మికులకు వాటర్ బాటిల్స్ డొనేట్
## - బొకేలు శాలువాలు వద్దు నూతన
## -చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి నూతన మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీని వాస్‌ను స్థానిక విలేకరుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి అభినం దనలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారి కలిసిన సందర్భంగా విలేకరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ బొకేలు, శాలువాలు వంటి ఆడంబరాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ఇస్తూ పేదలకు అవసరమై మంచి చేయాలని ఇందులో భాగంగా , వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కార్మికుల కోసం వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ప్రజాసేవలో ముందుండే పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ముఖ్యమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపటి నుండి జాతీయ సెమినార్

## - ఏర్పాట్లు పూర్తి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి ) కామారెడ్డి లో రెండు రోజు ల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్ కు సర్వం సిద్ధమై ందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అతిథుల రాక, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, మరియు సాంకేతిక ఏర్పా ట్లను ప్రిన్సిపాల్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులు మరియు పరిశోధనల ప్రాముఖ్యతను వివరించడానికి ఈ సెమినార్ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10గంటలకు జ్యోతి ప్రజ్వలనతో సెమినార్ ప్రారంభమవుతుంది.మొదటి రోజు రెండు ప్రధాన సెషన్లు నిర్వహించబడతాయి. ఇందులో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మేధావులు, ప్రొఫెసర్లు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు .

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

సూర్య/లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగులో 203 విద్యార్థులకు 201 విద్యార్థులు, హిందీలో 39 మంది విద్యార్థులకు 39 మంది విద్యార్థులు,సంస్కృతిలో 02 విద్యార్థులకు 02, విద్యార్థులు,ఉర్దూలో 08 విద్యార్థులకు 08 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ తెలిపారు.పరీక్షలు ఎలాంటి మాస్ కాపీంగ్ కు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# విద్యార్థి సంఘ నాయకుల అరెస్ట్

## - రౌండ్ టేబుల్ సమావేశాన్ని అడ్డుకున్న పోలీసులు

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంకు చేరుకున్నారు. రౌండ్ టేబుల్ సమావేశం జరగకుండా విద్యార్థి సంఘాల నాయకులను అడ్డుకున్నారు. విద్యార్థి సంఘాల నేతలు వినకపోవడంతో వారిని అరెస్టు చేసి దేవునిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకుడు విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మిర్ కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. వెంటనే వాటిని కాపాడాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములను కాపాడే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, బీడీఎస్ ఎఫ్ ఆజాద్, లక్ష్మణ్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో ఆధునిక పద్ధతులు: రైతులకు డీఎస్ఆర్ పై శిక్షణ

సూర్య బాల్కొండ /మెండోరా

మెండోర మండల కేంద్రంలో గల రైతు వేదికలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్ర మం జరిగింది. ఈ శిక్షణలో డీఎస్ఆర్ (డైరెక్ట్ సీడెడ్ రైస్) విధానం ద్వారా వరి విత్తనాలు విత్తడం, దీనివల్ల రైతులకు రూ. 8000-10000 వరకు ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని ట్రైనర్ కావేరి తెలిపారు. ఎరువులు, దుక్కి మందుల వాడకం, కాంప్లెక్స్ ఎరువు లలోని నత్రజని, భాస్వరం శాతం, అధిక పెట్టుబడి భారం తగ్గించే విధానా లపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ట్రైనర్ కావేరి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వంశీ కృష్ణ, జేసీఫ్ రవి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి 22వ వార్షికోత్సవం

సూర్య వేల్పూర్

వేల్పూర్ మండలం పడగల గ్రామంలో గంగపుత్ర సంఘం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని నిర్మించి స్వామివారిని ప్రతిష్టించారు. దీనికిగాను ప్రతిఏటా ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అదేవిధంగా 22వ సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమా లను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. గురువారం నా ఉదయం నిత్య పూజ, సాయంత్రం నిత్య పూజ, బలిహరణము, పల్లకి సేవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. 27వ తేదీన మరలా నిత్య పూజ, సాయంత్రం నిత్య పూజ, బలిహరణము, పల్లకి సేవలు నిర్వహిస్తామని తెలిపారు. 28న అభిషేకము, వస్త్రాలంకరణ, మండపారాధన, ఆహ్వానము గంగాజల అభిషేకం ఎదురుకోలు కార్యక్రమాలు 11 గంటల ముప్పై ఐదు నిమి షాలకు కళ్యాణ మహోత్సవాన్ని జరుపనున్నట్లు గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. 28వ తేదీన అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన విడిసి సభ్యులు

సూర్య మాక్లూర్

మండలంలోని చిక్లీ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా సానుకూ లంగా స్పందించినట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దీమేరి భూమయ్యా,ద్యాగ నరేష్, అబ్బులు,పల్లెన్న, ప్రభా కర్,సాయిలు, పోషన్న,రవి,నరేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# దయాల్ 100 మిస్ యూస్ చేసినందుకు ఒకరికి జైలు శిక్ష

సూర్య బాల్కొండ/ముప్కాల్

మద్యం మత్తులో డయల్ 100 కు ఫోన్ చేస్తూ అసభ్యంగా మాట్లాడుతున్న యువకుడిని ఆర్మూర్ మెజిస్ట్రేట్ కు తరలించారు, ముప్కాల్ మండలంలోని రేంజర్ల గ్రామానికి చెందిన సరుగుల ప్రేమ్ కుమార్ తండ్రి పేరు హనుమ ంతు ను ఆర్మూర్ జే ఎఫ్ సీ ఎమ్ 10 రోజుల జైలు శిక్ష విధిస్తున్నట్లు ముప్కాల్ ఎస్ఐ కిరణ్ పాల్ పేర్కొన్నారు.